


## 2026-27 బడ్జెట్‌లో ప్రభుత్వ శాఖల వారీగా కేటాయింపులు (రూ. కోట్లలో)

| శాఖ పేరు | కేటాయించిన నిధులు |
|---|---|
| వ్యవసాయం, సహకార శాఖ | రూ. 23,179 కోట్లు |
| పశుసంవర్ధక, మత్స్యశాఖ | రూ. 1,529 కోట్లు |
| వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ | రూ.12,511 కోట్లు |
| ఇంధన శాఖ | రూ. 21,285 కోట్లు |
| పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ | రూ.1,049 కోట్లు |
| ఆర్థిక శాఖ | రూ. 60,438 కోట్లు |
| ఆహార, పౌర సరఫరాల శాఖ | రూ. 7,366 కోట్లు |
| సాధారణ పరిపాలన శాఖ | రూ. 1,190 కోట్లు |
| ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ | రూ. 13,679 కోట్లు |
| ఉన్నత విద్యా శాఖ | రూ. 5,443 కోట్లు |
| హోం శాఖ | రూ. 11,907 కోట్లు |
| గృహ నిర్మాణ శాఖ | రూ. 7,430 కోట్లు |
| పరిశ్రమలు, వాణిజ్య శాఖ | రూ. 3,747 కోట్లు |
| సమాచార సాంకేతిక, కమ్యూనికేషన్స్ శాఖ | రూ. 875 కోట్లు |
| సాగునీటి శాఖ | రూ. 22,615 కోట్లు |
| కార్మిక, ఉపాధి శాఖ | రూ. 998 కోట్లు |
| న్యాయ శాఖ | రూ. 2,367 కోట్లు |
| శాసనసభ కార్యాలయం | రూ. 259 కోట్లు |
| మైనారిటీల సంక్షేమ శాఖ | రూ. 3,769 కోట్లు |
| మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | రూ. 17,907 కోట్లు |
| పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ | రూ. 33,688 కోట్లు |
| ప్రణాళిక శాఖ | రూ. 7,971 కోట్లు |
| రెవెన్యూ శాఖ | రూ. 4,020 కోట్లు |
| షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ | రూ. 11,784 కోట్లు |
| సెకండరీ విద్య (సెక్రటేరియట్) శాఖ | రూ. 21,231 కోట్లు |
| రవాణా శాఖ | రూ. 4,491 కోట్లు |
| రోడ్లు, భవనాల శాఖ | రూ. 8,298 కోట్లు |
| గిరిజన సంక్షేమ శాఖ | రూ. 7,937 కోట్లు |
| మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ | రూ. 3,143 కోట్లు |
| యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ | రూ. 2,127 కోట్లు |
| మొత్తం | రూ. 3,24,234 కోట్లు |

## రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులు 5.20 లక్షలు పెన్షనర్‌లు 2.94 లక్షలు

### జీతాలు, పెన్షన్‌ల ఖర్చు రూ.62,571 కోట్లు

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర విభాగాల్లో 5,20,368 మంది ఉద్యోగస్తులు ఉన్నారు. అలాగే పెన్షనర్‌లు 2,94,944 మంది ఉన్నారు. వీరి జీతాలకు రూ.49,461 కోట్లు ఖర్చువుతున్నాయి. ఉద్యోగులు, పెన్షనర్‌ల కలిపి మొత్తం 8,15,312 మంది ఉన్నారు. వీరి పెన్షన్‌లకు అయ్యే వ్యయం రూ.13,110 కోట్లు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్‌లకు కలిపి జీతభత్యాలు, పెన్షన్‌ల వ్యయం రూ. 62,571 కోట్లు. అయితే, వాటికి కరువు భత్యం, ఇతరాలు కలుపుకొని ఉద్యోగుల వేతనాలకు రూ.60 వేల కోట్లు, పెన్షనర్‌లకు సుమారు రూ.26వేల కోట్లు వెరసి మొత్తం 2025– 26 బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లకు చేరనుంది.

**మార్చి 1 నాటికి ఉద్యోగుల వివరాలు.**

| | | |
|---|---|---|
| రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు | – | 2,38,311 |
| జ్యుడీషియరీ | – | 9,479 |
| ఎయిడెడ్ విద్యా సంస్థలు | – | 2,312 |
| జెడ్‌పి/మండల పరిషత్ | – | 99,858 |
| మున్సిపల కార్పొరేషన్/మున్సిపాలిటీలు | – | 5,215 |
| పట్టణాభివృద్ధి సంస్థలు | – | 373 |
| జిల్లా గ్రంథాలయ సంస్థలు | – | 291 |
| రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు | – | 1,13,006 |
| యూనివర్సిటీలు | – | 4,448 |
| సహకారసంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు | – | 33,691 |
| దేవాలయాలు | – | 2,477 |
| పెన్షనర్‌లు | – | 2,94,944 |
| మొత్తం | – | 8,15,312 |

## గృహ నిర్మాణ రంగానికి భారీ ఊతం

### రూ. 7,430 కోట్లు కేటాయింపు

ప్రభుత్వం 2026–27 వార్షిక బడ్జెట్‌లో గృహ నిర్మాణ శాఖకు పెద్ద పీట వేసింది. రాష్ట్రంలోని బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకాలే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ఏడాది భారీగా నిధులను ప్రతిపాదించింది. ముఖ్యంగా పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా అడుగులు వేస్తూ, గృహ నిర్మాణ సంస్థకు అవసరమైన నిధులను కేటాయించింది. రాష్ట్ర బడ్జెట్ అంచనాల ప్రకారం, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి నిర్వహణ పద్దు, పథకాల పద్దు కింద ఈ క్రింది విధంగా నిధులు కేటాయింపులు జరిపింది. గృహ నిర్మాణ శాఖ కోసం ప్రభుత్వం మొత్తం రూ.7,430 కోట్లను ప్రతిపాదించింది. ఇందులో నిర్వహణ పద్దు కింద రూ. 1,929.60 కోట్లు కేటాయించారు. పథకాల పద్దు బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమాల అమలు కోసం రూ. 5,290.02 కోట్లను కేటాయించింది. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చే బలహీన వర్గాల గృహ నిర్మాణానికి బడ్జెట్‌లో స్పష్టమైన ప్రాధాన్యత లభించింది. గృహ నిర్మాణ కార్యక్రమాల నిర్వహణ, ఇతర ఖర్చుల కోసం రూ. 893.02 కోట్లు కేటాయించారు. కొత్త గృహాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కోసం పెట్టుబడి పద్దు కింద రూ. 4,397.00 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. గృహ నిర్మాణ కార్యక్రమాల కోసం ఆర్థిక సంస్థల ద్వారా అందించే రుణాల నిమిత్తం రూ. 1,909.59 కోట్లు ప్రతిపాదించింది. 2025–26 సవరించిన అంచనాలతో పోలిస్తే, ఈసారి గృహ నిర్మాణ పథకాల పద్దులో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి. గత ఏడాది పథకాల కోసం రూ. 5,290.02 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది కూడా అదే స్థాయిని కొనసాగిస్తూనే, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు బడ్జెట్ అంకెలు స్పష్టం చేస్తున్నాయి. పేదలందరికీ గృహ వసతి కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ భారీ కేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది. ఈ నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణ పనులు పూర్తి కావడమే కాకుండా, కొత్త గృహాల నిర్మాణానికి ఊతం లభించనుంది.

## పర్యాటకానికి 'మహర్దశ' బడ్జెట్‌లో భారీ కేటాయింపులు!

### గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 58 శాతం నిధులు

తెలంగాణ రాష్ట్ర పర్యాటక రంగాన్ని ప్రపంచ స్థాయి పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన 2026–27 వార్షిక బడ్జెట్‌లో పర్యాటక శాఖకు ఊహించని రీతిలో నిధుల వర్షం కురిసింది. గత ఏడాది కేవలం రూ.775 కోట్లు కేటాయించగా, ఈసారి ఆ మొత్తాన్ని ఏకంగా రూ.1,224 కోట్లకు పెంచుతూ ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు.2027లో రానున్న గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేకంగా రూ.500 కోట్లు కేటాయించారు. కుంభమేళా తరహాలో ఈ ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొత్త పర్యాటక విధానం ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.25,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని, తద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఎకో టూరిజం ప్రాజెక్టులకు ఈ నిధులను వెచ్చించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా 9 పవిత్ర యాత్రా సర్క్యూట్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.మొత్తానికి, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర సంస్కృతిని, పర్యాటక సంపదను కాపాడుకునేందుకు ప్రభు త్వం పెద్ద పీట వేయడంపై పర్యాటక రంగ నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**తెలంగాణ రైజింగ్ 2047 దిశగా అడుగులు: మంత్రి జూపల్లి ..**

తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించిన ఈ బడ్జెట్ అన్ని వర్గాల కలలను సాకారం చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ కనిపిస్తోందని, రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేదిగా ఉందని ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసాని ఇచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉందన్నారు. రైతులకు ఎంతో మేలు చేస్తుందని, సాగు, విద్య, వైద్యంతో పాటు 9 నూతన పథకాల అమలుకు బడ్జెట్ లో కేటాయింపుల చేయడం విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులకు ఎంతో మేలు చేసేలా ఉందన్నారు.

## రూ.17,907 కోట్లతో మున్సిపల్ శాఖకు భారీ ఊతం




రాష్ట్రంలో వేగంగా జరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చింది. మూసీ, మెట్రోరైల్, హైడ్రా, జిహెచ్ఎంసి లాంటి సంస్థలకు గతంలో మాదిరిగానే బడ్జెట్‌లో నిధులు ప్రతిపాదించింది. ప్రభుత్వం 2026–27 ఆర్థిక సంవత్సరానికిగాను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు రూ.17,907 కోట్లతో పుర పాలక శాఖకు నిధుల కేటాయింపు ప్రతిపాదించింది. గత సంవత్సరం రూ.17,677 కోట్లు ప్రతిపాదించగా, గతంలో కంటే ఈ దఫా రూ.230 కోట్లు అదనంగా ప్రతిపాదించింది. మొత్తం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి వివిధ ప్రాజెక్టులు, విభాగాలకు కేటాయించిన నిధులు ఇలా ఉన్నాయి. మెట్రో వాటర్ వర్క్స్ (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి) రూ.3,385 కోట్లు (తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ కోసం). జిహెచ్ఎంసి రూ.3,065 కోట్లు (నగర మౌలిక సదుపాయాల కల్పన కోసం). రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిబుల్ ఆర్): రూ.1,525 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి: రూ.1,500 కోట్లు (మూసీ పునరుజ్జీవనం, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు), హైదరాబాద్ మెట్రో రైల్: రూ.1,000 కోట్లు (పాతబస్తీ మెట్రో ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ సహా), హైడ్రా : రూ.200 కోట్లు (చెరువుల సంరక్షణ, విపత్తు నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగం), ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్): రూ.200 కోట్లు, మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఎంఎంటిఎస్): రూ.50 కోట్లు ఈ బడ్జెట్ కేటాయింపులు హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా, జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉన్న గ్లోబల్ సిటీగా మార్చడానికి ఉద్దేశించినవని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**భారత్ ఫ్యూచర్ సిటీ..**

భారత్ ఫ్యూచర్ సిటీ 30 వేల ఎకరాల్లో నిర్మించతలపెట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కనెక్టివిటీ కోసం ప్రత్యేక నిధులు ప్రతిపాదించింది. ఎస్ఎన్‌డిపి (నాలా అభివృద్ధి) కింద రూ.550కోట్లు కేటాయింపులకు ప్రతిపాదించింది. హిల్ట్ పాలసీ ద్వారా కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి తరలించడం, పాత ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం వంటి కార్యక్రమాలను ప్రోత్సహించనున్నారు.

## 2026-27వార్షిక బడ్జెట్‌లో 9 కొత్త పథకాలు

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర ప్రజల సంక్షేమ, అభ్యున్నతి కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో కొత్తగా 9 పథకాలను ప్రకటించింది. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, చేయూత, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు, విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన, నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం, ఉద్యోగుల ప్రమాద బీమా పథకం, సిఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం, ఎటిసి ట్రైనీలకు స్కాలర్ షిప్ పథకాలను బడ్జెట్‌లో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. ఈ పథకాలకు అవసరమైన నిదులను కూడా బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

**ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం కోసంసామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్య తరగతి, ధనిక అని తేడా చూడకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందించే విధంగా 2026 జూన్ 2వ తేదీ 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'ను ప్రారంభించనున్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.4,000 కోట్లు ప్రతిపాదించారు.

**చేయూత:** 'చేయూత' పథకానికి అర్హులైన వారికి 2 లక్షల నూతన పెన్షన్లను మంజూరు చేయనున్నారు. ఈ పథకం మొత్తానికి బడ్జెట్‌లో రూ.14,861 కోట్లు ప్రతిపాదించారు.

**తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు**



ఎంపిక చేసిన ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, డిజిటల్ సదుపాయాలు, ప్రత్యేక రవాణా వ్యవస్థలతో అన్ని వనరులతో కూడిన 'తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు'గా మార్పు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ స్కూళ్ళలో ప్రీప్రైమరీ నుండి 12వ తరగతి వరకు 1500 మంది విద్యార్థులకు విద్య అందించనుంది. ఈ పథకం మొత్తానికి బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రతిపాదించారు.

**విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం**



2026–27 విద్యా సంవత్సరం నుంచి ప్రీప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగి జావ అందిస్తారు. ఈ పథకం మొత్తానికి బడ్జెట్‌లో రూ.800 కోట్లు ప్రతిపాదించారు.

**ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ అభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా ఇకపై నూతనంగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించనున్నారు. ఈ పథకం మొత్తానికి బడ్జెట్‌లో రూ.100 కోట్లు ప్రతిపాదించారు.

**నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం**

ఉద్యోగస్తులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ దాదాపు 23.51 లక్షల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 421 ఎంపానెల్ ప్రైవేట్ ఆసుపత్రులలో 1,998 వ్యాధులకు ఈ పథకం ద్వారా చికిత్సను పొందవచ్చు. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందిస్తారు.

**ఉద్యోగుల ప్రమాద బీమా పథకం**



ఉద్యోగుల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా సమగ్ర ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.20 కోట్ల ప్రమాద బీమా వర్తిస్తుంది. 60 ఏండ్ల వరకు రూ.10 లక్షల టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.2 కోట్ల అదనపు కవరేజ్ లభించే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. ఈ పథకం 7.57 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు వర్తిస్తుంది. ఈ రెండు పథకాల మొత్తానికి బడ్జెట్‌లో రూ.1,056 కోట్లు ప్రతిపాదించారు.

**సిఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం**



రాష్ట్ర యువతకు వివిధ రంగాలలో తగిన నైపుణ్య శిక్షణను, వారికి ఉపాధి లభించిన వివిధ దేశాలకు సంబంధించిన భాషా జ్ఞానంలో శిక్షణ ఇప్పించడం, వారికి వీసా మార్గదర్శకత, విదేశీ ప్రయాణానికి కావలసిన రక్షణను ఇచ్చి విదేశాలలో ఆరోగ్య సేవలు, హస్పిటాలిటీ, నిర్మాణపు పనులు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం సిఎంఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించనున్నారు. ఈ బడ్జెట్‌లో సిఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రామ్ పథకానికి రూ.1,056 కోట్లు ప్రతిపాదించారు.

**ఎటిసి ట్రైనీలకు స్కాలర్ షిప్**



ఎటిసిలో శిక్షణ పొందుతున్న ట్రైనీలకు ప్రతినెల రూ.2 వేల స్కాలర్ షిప్ రూపంలో ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బడ్జెట్‌లో ఎటిసి ట్రైనీలకు స్కాలర్‌షిప్ పథకానికి రూ.80 కోట్లు ప్రతిపాదించారు.

## ఐటి శాఖకు 13 శాతం పెరుగుదల

తెలంగాణ 2026–27 బడ్జెట్‌లో ఐటి, కమ్యూనికేషన్స్ శాఖలకు రూ.875 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం 2025–26లో రూ.774 కోట్ల కేటాయింపు నుంచి రూ.101 కోట్లు (13శాతం) పెరిగింది.ప్రభుత్వం ఈ పెరుగుదల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చాలని, ఎఐ సిటీ, స్టార్టప్‌లు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై దృష్టి పెడుతోంది. మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.3.24 లక్షల కోట్లతో పెరిగినా, ఐటి రంగ ప్రాధాన్యత స్పష్టంగా కనిపిస్తోంది.విపక్షాలు కమ్యూనికేషన్స్‌కు ప్రత్యేక బడ్జెట్ లేకపోవటంపై ప్రశ్నించాయి. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఐటి విద్యార్థులకు రూ.2,000 సహాయం, హైటెక్ సెంటర్ల అభివృద్ధితో రంగాన్ని బలోపేతం చేస్తోంది.

## హోంశాఖకు 17శాతం అదనపు నిధులు

రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసేందుకు, ఆధునిక సాంకేతికతను పోలీసు వ్యవస్థలోకి తీసుకువచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులను కేటాయించింది. శాసనసభలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్‌లో హోం శాఖకు రూ. 11,907 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. గత ఏడాది కేటాయించిన రూ. 10,188 కోట్లతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల. అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టుల పునరావాసం, వారికి ఉపాధి కల్పన కోసం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చారు. సామాజిక మార్పు ద్వారానే నక్సలిజానికి ముగింపు పలకవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిరోధానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం 'ఈగల్' బలోపేతం కోసం, కొత్త ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ఏర్పాటు కోసం నిధులను కేటాయించారు. సైబర్ నేరాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కొనుగోలు, సిసి కెమెరాల నెట్‌వర్క్ విస్తరణకు ఈ నిధులు వెచ్చించనున్నారు.

**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్:** పోలీస్ కుటుంబాల పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా పోలీస్ రెసిడెన్షియల్ స్కూల్' పనులను వేగవంతం చేయనున్నారు.

**హోం గార్డులకు ఊరట:** గత ఏడాది పెంచిన వేతనాలతో పాటు, వారికి సామాజిక భద్రత కల్పించే పథకాలకు నిధుల కొనసాగింపు ఉంటుంది. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, అందుకే పోలీస్ శాఖకు నిధుల విషయంలో వెనకాడటం లేదని మంత్రి తన ప్రసంగంలో స్పష్టం చేశారు.




## ఆరు గ్యారెంటీలకు కోత

### ఇందిరమ్మ ఇళ్ళ నిధులలో రూ.5371 కోట్ల నిధులు తగ్గింపు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలకు నిధులలో యధావిధంగా కొనసాగించింది. గత 2025–26 బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీలకు రూ.56,084 కోట్లను కేటాయించగా శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026–27 వార్షిక బడ్జెట్‌లో రూ.50,713 కోట్లను ప్రభుత్వం ప్రతిపాదించింది. తద్వారా ఈ ఆరు గ్యారెంటీలలోని తొమ్మిది పథకాలకు రూ.5371 కోట్ల నిధులను కోత విధించింది. 'ఇందిరమ్మ' పథకానికి గత బడ్జెట్‌లో రూ.12,571 కోట్లను కేటాయించగా ఈసారి బడ్జెట్‌లో సగానికి కోత విధిస్తూ రూ.5,500 కోట్లను కేటాయించింది. వ్యవసాయ రంగంలో అత్యంత కీలకమైన రైతులకు ప్రభుత్వం భరోసాను ఇస్తూ 'రైతు భరోసా' పథకానికి అత్యధికంగా రూ.18 వేల కోట్లను, వృద్దులు, వికలాంగులు, వితంతు మహిళల పెన్ష న్ పథకమైన 'చేయుత' పథకానికి రూ.14,861 కోట్లను, ఆర్‌టిసి బస్సులలో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించిన 'మహాలక్ష్మి' పథకానికి రూ. 4305 కోట్లను, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరాకు 'గృహజ్యోతి' పథకానికి రూ.2,080 కోట్లను, రైతులు పండిస్తున్న సన్న రకం ధాన్యానికి ఎకరాకు రూ.500 బోనస్ కోసం రూ.1,800 కోట్లను, పేదలకు ఉచిత వైద్యం అందించే 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకానికి రూ.1,143 కోట్లు, 'మహాలక్ష్మి పథకం' కింద ఎల్‌పిజి గ్యాస్ సబ్సిడీ చెల్లింపు కోసం రూ.723 కోట్లను, భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉద్దేశించిన 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకానికి రూ.600 కోట్లను ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో యధావిధిగా ప్రతిపాదించింది.

**ఆరు గ్యారెంటీలకు 2025–26, 2026–27 వార్షిక బడ్జెట్‌లలో కేటాయించిన నిధుల వివరాలు**

| క్ర.సం. పథకం పేరు | 2025–26 | 2026–27 |
|---|---|---|
| 1. రైతు భరోసా | రూ. 18,000 కోట్లు | రూ. 18,000 కోటు |
| 2. చేయూత | రూ. 14,861 కోట్లు | రూ. 14,861 కోట్లు |
| 3. ఇందిరమ్మ ఇళ్లు | రూ. 12,571 కోట్లు | రూ. 5,500 కోట్లు |
| 4. మహాలక్ష్మి (ఆర్‌టిసి) | రూ. 4,305 కోట్లు | రూ. 4,305 కోట్లు |
| 5. వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ | రూ. 3,500 కోట్లు | రూ. 3,500 కోట్లు |
| 6. గృహ జ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్) | రూ. 2,080 కోట్లు | రూ. 2,080 కోట్లు |
| 7. రాజీవ్ ఆరోగ్యశ్రీ | రూ. 1,143 కోట్లు | రూ. 1,143 కోట్లు |
| 8. మహాలక్ష్మి పథకం కింద ఎల్‌పిజి సబ్సిడీ | రూ. 723 కోట్లు | రూ. 723 కోట్లు |
| 9. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా | రూ. 600 కోట్లు | రూ. 600 కోట్లు |
| మొత్తం | రూ. 56,084 కోట్లు | రూ. 50,713 కోట్లు |

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా రాష్ట్రం. ఫోన్ నం. 08743-232428
ఆర్.సి నం. డి6/73/2025 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ: 16.03.2026
ది.01.05.2026 నుండి ది.30.04.2027 వరకు ఒక సం.ర కాలమునకు దేవస్థానమునకు నిత్యాన్నదాన సత్రము మరియు పడితరమునకు అవసరమైన కాయగూరలు, ఆకుకూరలు సరఫరాచేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది: 21.03.2026 ఉదయం గం.11.00ల నుండి, టెండరు దాఖలు చేయు చివరి తేదీ: 04.04.2026 ఉదయం గం.11.00 వరకు, టెక్నికల్ బిడ్ తెరచు తేదీ: 04.04.2026 ఉదయం గం.11.30లకు, ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేదీ: 04.04.2026 మధ్యాహ్నం గం.12.00లకు. ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును. లేదా ఈ కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
సం/- కె. దామోదర్ రావు
కార్యనిర్వహణాధికారి
DIPR R.O. No. : 17336-PP/CL/ADVT/1/2025-26, Date: 20-03-2026

**పురపాలక సంఘ కార్యాలయము - హుజురాబాద్, జిల్లా: కరీంనగర్**
లేఖ నెం. E1/75/2025-26 టెండర్ ప్రకటన తేదీ: 20.03.2026
హుజురాబాద్ పురపాలక సంఘ వివిధ గ్రాంట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను అర్హత/ ఆసక్తి కలిగిన రిజిష్టర్డు సివిల్ కాంట్రాక్టర్ల అధీకృత డీలర్ల నుండి e-procurement ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. **01. పనుల సంఖ్య:** ( 04 ) పనులు, **02. టెండర్ల విలువ:** 31.25 లక్షలు, **03. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ:** 23.03.2026 ఉదయం 11.00 నుండి, **04. బిడ్ డౌన్‌లోడ్ చివరి తేదీ మరియు సమయము :** 26.03.2026 సాయంత్రం 4.00 గం. వరకు, **05. బిడ్లు తెరుచు తేదీ మరియు సమయము:** 26.03.2026 సాయంత్రం 4.05 నుండి. ఇతర వివరముల కొరకు www.Tender.Telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు. సంబంధిత వివరముల కొరకు మునిసిపల్ ఇంజనీర్ గారిని సంప్రదించగలరు. N.సుధాకర్‌రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్-8501845507
సం/- కమిషనర్, పురపాలక సంఘము, హుజురాబాద్.
DIPR R.O. No. : 17415-PP/CL/ADVT/1/2025-26, Date: 20-03-2026

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, ఖైరతాబాద్ జోన్, హైదరాబాద్.
కొటేషన్లను ఆహ్వానిస్తూ ప్రకటన
NIQ No. 14/EE-II/KHAIRATABAD ZONE/GHMC/2025-26 తేదీ: 18.03.2026

| NIQ No. | పని పేరు: |
|---|---|
| 14 | ఈ క్రింది పనుల కోసం కొటేషన్లు ఆహ్వానించబడినవి: 10mm మందం గల టఫ్నెన్డ్ గ్లాస్‌తో తయారు చేయబడిన KLIO సింగిల్ గ్లేజ్ పార్టిషన్ల సరఫరా మరియు అమరిక. ఈ ప్యానెళ్లకు 45x25mm (H) గల సహజ యానోడైజ్డ్ అల్యూమినియం గ్రౌండ్ ప్రొఫైల్ ఆధారంగా ఉంటుంది. ఇది సస్పెండెడ్ ఫాల్స్ సీలింగ్‌కు జోడించబడిన 45x25mm (H) సీలింగ్ ప్రొఫైల్‌కు అనుసంధానంగా ఉంటుంది. గ్రౌండ్ మరియు సీలింగ్‌లో వంపుల కోసం, గ్రౌండ్ & సీలింగ్ ప్రొఫైల్‌కు దిగువన ఫోమ్ టేప్ KL 009 ఆధారంగా ఉంటుంది. నిలువు అంచుల వద్ద గాజు పలకలను 45x25mm పరిమాణంలో ఉన్న KL 002 వర్టికల్ ప్రొఫైల్‌తో చుట్టారు. గాజును గాజుతో కలపడానికి 1 mm x 7mm క్లియర్ సిలికాన్ టేప్‌ను ఉపయోగిస్తారు (KL 007 'I' ప్రొఫైల్‌తో గాజును గాజుతో కలపడం కూడా అందుబాటులో ఉంది). మూలలోని గాజును గాజుతో కలిపే చోట KL 005 90డిగ్రీ కార్నర్ ప్రొఫైల్ మరియు KL 006 135డిగ్రీ కార్నర్ ప్రొఫైల్ ఉంటాయి. 'I' జంక్షన్‌లోని గాజును గాజుతో కలిపే చోట KLIO 004 'I' ప్రొఫైల్ ఉంటుంది. మెరుగైన ధ్వనిశాస్త్రం కోసం KL 005 మరియు KLIO 004 ప్రొఫైల్లకు ఇంటర్నల్ టేప్ KL 011 మద్దతు ఇస్తుంది. 50x25x2mm అల్యూమినియం ఫ్రేమ్ 12mm మందపాటి ప్లైవుడ్ మరియు 1 mm మందపాటి డెకరేటివ్ మెలమైన్ లామినేట్ (మ్యాట్ ఫినిష్) ఉపయోగించి వాల్ ప్యానెలింగ్‌ను, అన్నిరకాల మెటీరియల్స్, అడెసివ్స్, ఫిట్టింగ్స్ మరియు లేబర్ ఛార్జీలతో సహా పూర్తిగా అందించడం మరియు బిగించడం.<br>ఇంజనీర్-ఇన్-ఛార్జ్ ఆదేశాల మేరకు, 25 HP, 1440 RPM, 3 ఫేజ్ IE2 TEFC ఇండక్షన్ మోటార్, సెంట్రిఫ్యూగల్ బ్లోవర్ వీల్, V-బెల్ట్ డ్రైవ్ సిస్టమ్, పుల్లీలు, బెల్టులు, షాఫ్ట్, పెడెస్టల్ బేరింగ్స్ మరియు MS బేస్ ఫ్రేమ్‌తో కూడిన 25 HP కోల్ ఎయిర్ బ్లోవర్ డ్రైవ్ అసెంబ్లీని, ఇన్‌స్టాలేషన్, అలైన్‌మెంట్, టెస్టింగ్ మరియు కమిషనింగ్‌తో సహా పూర్తిగా అందించడం మరియు సరఫరా చేయడం.<br>ఆస్ట్‌బర్గ్ కంపెనీ ఇన్‌లైన్ ఫ్యాన్ AFV-19 DP, సెంట్రిఫ్యూగల్ ఎగ్జాస్ట్ ఫ్యాన్ ADD-200, డిస్క్ డిఫ్యూజర్లు AS506-125-MM(ADD125), 5' ఫ్లెక్సిబుల్ ఫ్యాబ్రిక్ డక్ట్‌లు, 5' SS హోస్ క్లాంప్‌లు, 200mm నుండి 100mm వరకు ABS రెడ్యూసర్లు, ఔటర్ స్టీల్ ఎగ్జాస్ట్ కౌల్ ASF 150Q మరియు 72mm డక్ట్ సీలింగ్ టేప్‌తో కూడిన పూర్తి వాష్‌రూమ్ మరియు ప్యాంట్రీ వెంటిలేషన్ సిస్టమ్‌ను, అన్ని ఫిట్టింగ్లు, ఫిక్సింగ్, టెస్టింగ్ మరియు కమిషనింగ్‌తో సహా పూర్తిగా అందించడం మరియు ఇన్‌స్టాల్ చేయడం.<br>మెరినో కంపెనీ కాంపాక్ట్ లామినేట్ టాయిలెట్ క్యూబికల్ పార్టిషన్లను (12 mm మందం గల HPL బోర్డులతో తయారు చేయబడినవి), డోర్లు, పిలాస్టర్లు మరియు పార్టిషన్లతో సహా, ఆమోదించబడిన డిజైన్ మరియు ఇంజనీర్-ఇన్-ఛార్జ్ ఆదేశాల ప్రకారం, హింజ్లు, ఇండికేటర్ లాక్, కోట్ హుక్, సర్దుబాటు చేయగల SS legs, అల్యూమినియం టాప్ రెయిల్, బ్రాకెట్లు మరియు ఫాస్టెనర్ల వంటి SS 304 గ్రేడ్ హార్డ్‌వేర్‌తో పూర్తిగా అందించడం మరియు ఫిక్స్ చేయడం. |

| | |
|---|---|
| టెండర్ ప్రకటన / బిడ్ ఆహ్వాన తేదీ / స్పెసిఫికేషన్లు పొందడం | 20-03-2026 ఉదయం 10.30 గంటలకు |
| బిడ్ సమర్పణకు చివరి తేదీ మరియు సమయం /(లేదా) సీల్డ్ కొటేషన్లు స్వీకరించడం | 23-03-2026 మధ్యాహ్నం 12.15 గంటలకు |
| ప్రీక్వాలిఫికేషన్ & టెక్నికల్ బిడ్ల ప్రారంభం | 23-03-2026 మధ్యాహ్నం 12.30 గంటలకు |

**గమనిక:-** స్పెసిఫికేషన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II కార్యాలయం, ఖైరతాబాద్ జోన్, జిహెచ్ఎంసి, ఖైరతాబాద్, హైదరాబాద్ వారి కార్యాలయం నుండి పొందవచ్చు మరియు సీల్డ్ కొటేషన్లను అదే కార్యాలయంలో సమర్పించాలి.
కావున, అర్హత కలిగిన ఏజెన్సీలు పైన పేర్కొన్న కాల వ్యవధిలో, అవసరమైన అన్ని వివరాలతో తమతమ బిడ్లను సమర్పించవచ్చు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్-II, ఖైరతాబాద్ జోన్, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 17392-PP/CL/ADVT/1/2025-26, Date: 20-03-2026